

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా. 6:20 (సోమవారం)

సెహరీ

ఉ. 5:07 (మంగళవారం)

## మనోధైర్యం మానసిక వికాసం అవసరం




వివరాలు 8లో..

సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 3 మార్చి 2025
పేజీలు 8



### నిల్వ మాంసం, చేపల విక్రయాలతో...

# ప్రమాదంలో ప్రజారోగ్యం

• తుంగలో తొక్కిన నిబంధనలు • అధికారుల మధ్య సమన్వయ లోపమే కారణమా?

వివరాలు 2లో




# అధ్వానంగా రైల్వే ట్రాక్లు

- ట్రాక్లు వద్ద రోడ్డుని సరిచేయటం మరిచిన అధికారులు
- ప్రమాదాలకు గురవుతున్న ప్రమాణికులు
- తమ మొరపట్టించుకునే వారేలేరంటున్న తీవ్ర ఆవేదనలో ప్రయాణికులు

వివరాలు 2లో



# నిల్వ మాంసం, చేపల విక్రయాలతో ప్రమాదంలో ప్రజారోగ్యం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన జంతు మాంసాలు, చేపలే విక్రయిస్తున్నారా? అధికారులు అనుమతించిన మాంసాన్నే మనం కొంటు న్నామా? మనం తింటున్నది నాణ్యమైన చేపలు, మాంసమేనా? జిల్లా, మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లోనూ మాంసాహార ప్రియులను వేధిస్తున్న ప్రశ్నలివి..

**ప్రజారోగ్యంతో చెలగాటం**

మాంసం విక్రయాల వెనుక మోసం దాగి ఉన్నట్లు, నాసిరకం, అనారోగ్య జంతువుల మాంసాన్ని విక్రయం చేస్తున్నట్లు సమాచారం. ఐస్, ఫ్రీజర్లలో వుంచిన చికెన్, మటన్, చేపలు, రొయ్యల నిల్వలను మరుసటి రోజు విక్రయిస్తూ స్థానిక హోటళ్లకు తరలిస్తున్నారనేది ఆరోపణ. ఇంత జరుగుతున్నా ఏ ఒక్కరూ చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడంపై ప్రజాగ్రహం వ్యక్తం అవుతోంది. మాంసం, చేపల విక్రయాలపై నిఘా కరువైందని, పంచాయతీ, వెటర్నరీ విభాగాల అధికారుల మధ్య సమన్వయ లోపంతో నాసిరకం, నాణ్యత లోపించిన మాంసం చేపల విక్రయాలు జోరుగా సాగుతున్నాయని అంటున్నారు. అధికారికంగా, అనధికారికంగా నిర్వహిస్తోన్న మాంసం, చేపల విక్రయకేంద్రాలు నిబంధనలు పాటించకుండా ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నాయని ఆవేదన వ్యక్తం అవుతోంది. ఎక్కడ పడితే అక్కడ మురుగు కాలువలకు అనుకుని, రోడ్ల మీద, అపరిశుభ్ర పరిసరాల్లోనే చేపలు, మాంసం విక్రయాలు జరుగుతుండడంపై ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఆదివారం అయితే పరిస్థితి మరింత దారుణంగా వుంటుందని, అపరిశుభ్ర ప్రదేశాల్లో అమ్మకాలు చేయడం, అపరిశుభ్రమైన నీటిలోనే మాంసాలను శుభ్రపరుస్తూ, అదేనీటిలో పదే పదే మాంసాలను ముంచుతూ విక్రయం చేస్తున్నారని, దుకాణాల్లోనూ అపరిశుభ్రమైన వాతావరణమే వుంటుందని అంటున్నారు.

**తుంగలో తొక్కిన నిబంధనలు**

అలాగే కిలో చికెన్ రూ.200 నుండి రూ.250, కిలో మటన్ రూ.600 నుంచి రూ.800, చేపలు కిలో రూ.200 నుండి రూ.400 ల వరకు అధిక ధరలకు విక్రయం చేస్తూ, తూనికలో సైతం మోసం చేస్తున్నారని వాపోతున్నారు. మిగులు మాంసాన్ని, చేపలను నాసిరకం, వయస్సు మళ్లిన, అనారోగ్యంగా ఉన్న గొర్రెలు, మేకల నుంచి సేకరించిన మాంసాన్ని విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని తీవ్ర ప్రమాదంలోకి నెడుతున్నారని ఆరోపిస్తున్నారు. అనుమతి ఉన్న దుకాణాల్లో మాత్రమే మాసం విక్రయాలు చేయాలని నిబంధనలు చెబుతున్నా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న చికెన్, మటన్ సెంటర్లు అధికారికంగా ఎటువంటి అనుమతులు లేకుండానే సాగుతున్నాయి. అలాగే పశువైద్య అధికారులు ఆరోగ్యకరమైనవని ధృవీకరించిన జంతువులనే వధించి, ఆపై పంచాయతీ ముద్ర వేసిన మాంసాన్ని మాత్రమే విక్రయించాలనే నిబంధనలు ఉన్నా, అనారోగ్యంతో వున్న, వయస్సు మళ్లి నీరసించిపోయిన, చనిపోయిన కోళ్ళు, గొర్రెలు, మేకలు, పందులనే వధిస్తూ అధికారుల పరీక్షలు, అనుమతిలేని మాంసాలనే విక్రయం చేస్తున్నారు. ఎటువంటి పరిశీలనలు,

### తుంగలో తొక్కిన నిబంధనలు

### అధికారుల మధ్య సమన్వయ లోపమే కారణమా?

అనుమతులు, తనిఖీలు లేకుండా సాగుతున్న అనధికార, అపరిశుభ్ర, అనారోగ్య కరమైన జంతు మాంసాలు, చేపలను క్రయంచేసి తినినందువలన ప్రజారోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని, తద్వారా డయేరియా, కలరా, బర్డ్ ఫ్లూ తదితర వ్యాధులు ప్రబలుతాయని వైద్య, ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నాసిరకం, నిల్వచేసిన, అనుమతిలేని మాంసం, చేపలు అనుమానం వస్తే పంచాయతీ, వెటర్నరీ వైద్యులకు సమాచారం ఇచ్చి, చర్యలు చేపట్టేవరకు వెనుకాడవద్దని సలహాయిస్తున్నారు.



## ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్‌పై సస్పెన్షన్



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్‌పై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనుమతి లేకుండా వివిధ మార్లు అమెరికా, జార్జియా, స్వీడన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యూకే తదితర దేశాలకు వెళ్లడంపైన సునీల్ కుమార్‌పై ఆరోపణలు వచ్చాయి. సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించారంటూ ఆయన్ని సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. పీవీ సునీల్ కుమార్ అనధికార విదేశీ ప్రయాణాలు జాతీయ భద్రతకు ముప్పు తెచ్చేదిగా ఉందని తేల్చిచెప్పింది. ఐపీఎస్ అధికారిగా ఆయన వద్ద చాలా సున్నితమైన సమాచారం బయటకు పొక్కి ఉండొచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. వివిధ కేసుల దర్యాప్తు, విచారణలకు సంబంధించిన అంశాలు కూడా అనధికార విదేశీ ప్రయాణాల్లో బయటకు వెల్లడయ్యే ముప్పు ఉందని ప్రభుత్వం తెలిపింది. విచారణ పూర్తి అయ్యేంత వరకూ విజయవాడ వదిలి వెళ్లొద్దని సునీల్ కుమార్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

**అనుమతులు ఉల్లంఘించి పర్యటనలు :** వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో 6 సార్లు ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేకుండానే వివిధ దేశాలకు సునీల్ కుమార్ ప్రయాణించినట్లుగా గుర్తించారు. 2024 ఫిబ్రవరిలో జార్జియా పర్యటనకు అనుమతి తీసుకుని ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను ఉల్లంఘించి దుబాయ్?లో సునీల్ కుమార్ పర్యటించినట్టు పేర్కొంది. ప్రభుత్వ అనుమతి లేకుండా రహస్యంగా 2023 సెప్టెంబర్ 2వ తేదీన హైదరాబాద్ నుంచి స్వీడన్ వెళ్లి సెప్టెంబర్ 11న హైదరాబాద్ తిరిగివచ్చారని పేర్కొంది. అలాగే 2023 ఫిబ్రవరి 1న హైదరాబాద్ నుంచి దుబాయి మీదుగా అమెరికా వెళ్లి 2023 ఫిబ్రవరి 28న అమెరికా నుంచి హైదరాబాద్?కు స్పష్టం చేసింది. 2022 డిసెంబర్ 14 నుంచి డిసెంబర్ 19 వరకు జార్జియా పర్యటనకు అనుమతి తీసుకుని దుబాయ్?లో పర్యటించారని పేర్కొంది. 2021 అక్టోబర్ 2న హైదరాబాద్ నుంచి దుబాయ్ వెళ్లి అక్టోబర్ 10న హైదరాబాద్ వచ్చారని వెల్లడించింది. ఈ పర్యటనకు ప్రభుత్వ అనుమతి లేదని పేర్కొంది. అలాగే 2019 డిసెంబర్ 21 నుంచి 2020 జనవరి 4 తేదీ వరకు అమెరికాలో పర్యటించేందుకు అనుమతి తీసుకుని అనుమతులకు విరుద్ధంగా యూకేలో పర్యటించారని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**జాతీయ భద్రతకు ముప్పు:** ప్రభుత్వ అనుమతులు లేకుండా పలుమార్లు విదేశీ పర్యటనలు చేసిన నేపథ్యంలో సునీల్ కుమార్?ను సస్పెండ్ చేస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉండి పై స్థాయి అధికారులు, ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోకుండా నిబంధనలు అతిక్రమించినట్టు స్పష్టం చేసింది. పోలీసు శాఖలో తన కంటే సీనియర్ స్థాయిలో ఉన్న కమాండింగ్ అధికారులకు కూడా చెప్పకుండా చేసిన విదేశీ పర్యటనలు జాతీయ భద్రతకు ముప్పు తెచ్చిందని స్పష్టం చేసింది. వీటి వెనుక ఆయన స్వప్రయోజనాల కూడా ఉన్నట్టు ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేసింది. అఖిల భారత సర్వీస్ నిభందనలు ఉల్లంఘించటంతో పాటు తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘన కింద ఆయన్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## సబ్సిడీ లోన్లు వస్తున్నాయని రజకులందరూ ఆన్లైన్లో అప్లై చేసుకోవాలి




**విజయవాడ మేజర్ న్యూస్ :** రజక అభ్యుదయ సంఘం మొగల్రాజపురం తెలుగుదేశం పార్టీ ఆఫీసులో అధ్యక్షులు పెందుర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ నెల మంత్లీ మీటింగ్ జరిగినది. ముఖ్యఅతిథిగా రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదనరావు విచ్చేశారు వారు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లు వస్తున్నాయని రజకులందరూ ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని వివరించారు. 2014నుండి2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో మాత్రమే వచ్చాయని మరల ఇప్పుడు 2025 లో సీఎం చంద్రబాబు విడుదల చేశారని. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ కార్పొరేషన్ నిర్వీర్యం అయ్యిందని వివరించారు అలాగే రాష్ట్ర బడ్జెట్లో బీసీ కార్పొరేషన్ కి 47 వేల 456 కోట్ల రూపాయలు విడుదల చేశారు. ఆదరణ పథకాని కూడా 1000 కోట్లతో బడ్జెట్లో కులవృత్తిదారులకు చేతివృత్తుదా రులకు ఇవ్వటం అనేది చంద్రబాబు వల్లే సాధ్యపడిందని తెలియజేశారు ఈ పథకాలన్నీ కూడా అందరూ ఉపయోగించుకోవాలని వివరించారు

# పెడనలో అధ్వానంగా రైల్వే ట్రాక్లు

### ట్రాక్లు వద్ద రోడ్డుని సరిచేయటం మరిచిన అధికారులు

### ప్రమాదాలకు గురవుతున్న ప్రమాణికులు

### తమ మొర పట్టించుకునే వారే లేరంటున్న ప్రయాణికులు




**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలో గల గూడూరు రోడ్డు, బందర్ రోడ్‌లో ఉన్న రైల్వే ట్రాక్లు పూర్తి అధ్వానంగా మారాయి. ఇటీవల రైల్వే డబ్లింగ్ పనులలో భాగంగా రైలు పట్టాలు అదనముగా ఏర్పాటు చేశారే కానీ ఆ రైల్వే ట్రాక్లు వద్ద రోడ్డుని సరి చేయటం రైల్వే అధికారులు మర్చిపోయారు. దీంతో ఈ రైల్వే ట్రాక్లు దాటుతున్న ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురై చిన్న చిన్న ప్రమాదాలకు కూడా లోనవుతున్నారు. అసలే గూడూరు రోడ్ లో రైల్వే గేటు పడితే 20 నుండి 30 నిమిషాల సేపు వేచి ఉండాల్సి వస్తుంది అని పట్టణ ప్రజలు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందని అంటున్నారు. విజయవాడ నుండి పెడన పట్టణానికి వచ్చిన ట్రైన్లు బందరు రైల్వే గేట్ దాటితేనే గాని పెడన పట్టణంలో గల



గూడూర్ రోడ్లో రైల్వే గేటు ఎత్తడం లేదని దీనివల్ల ఉదయం సాయంత్రం వేళల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని దీనికి తోడు ట్రాకులు వద్ద విపరీతమైన గుంతలుగా ఉండటంతో ద్విచక్ర వాహరదారులు ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ఈ రైల్వే ట్రాక్ వద్ద రెండిసి స్పీడ్ బ్రేకర్లు ఉండడంతో మహిళలను ఎక్కించుకొని ద్విచక్ర వాహనాలపై వెళ్ళాలంటే ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటున్నారు. గూడూరు రోడ్లో ప్రభుత్వ నేషనలైజ్ బ్యాంకులు, ప్రభుత్వ, ప్రైవేటు, స్కూళ్లు, కళాశాలలు ఉండటంతో పెడన పట్టణానికి సంబం ధించిన ఎం.ఎం ప్రధాన రోడ్డు ఇదే అవటంతో ఆ రైల్వే ట్రాక్ వద్ద తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని పట్టణ ప్రజలు చెబుతున్నారు. ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చిన మొరపెట్టుకున్న ఫలితం శూన్యమని వాపోతున్నారు. ఇప్పటికైనా పట్టణంలో గల ఈ రెండు రైల్వే ట్రాక్ల వద్ద రోడ్డును సరిచేసి ప్రయాణికుల ఇబ్బందులు రైల్వే అధికారులు తీర్చాలని కోరుతున్నారు.

# 2030 నాటికి 1 మిలియన్ విద్యార్థులను శక్తివంతం చేయాలాని లక్ష్యంగా పెట్టుకున్న హిందూజా ఫౌండేషన్




**అమరావతి, మార్చి 1, మేజర్ న్యూస్ :** విద్యలో 75 సంవత్సరాల అద్భుతమైన ప్రయాణాన్ని గుర్తుచేస్తూ, హిందూజా గ్రూప్ తన ప్రధాన సంస్థ హిందూజా కాలేజ్ ఆఫ్ కామర్స్ ద్వారా భారతదేశ భవిష్యత్తును రూపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది, ఇది శరణార్థుల పిల్లల కోసం ఒక వినయపూర్వకమైన ప్రాథమిక పాఠశాలగా ప్రారంభమైంది. నేడు 6000 మందికి పైగా విద్యార్థులతో, హిందూజా కళాశాల ఇప్పుడు డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మారే దిశగా ముందుకు సాగుతోంది. ఈరోజు హిందూజా ఫౌండేషన్ ద్వారా గ్రూప్, రోడ్ టు స్కూల్, రోడ్ టు లైవ్లిహుడ్ వంటి కార్యక్రమాల ద్వారా భారతదేశం అంతటా 7,00,000 మందికి పైగా విద్యార్థులను పెంచుతోంది. 2030 నాటికి 1 మిలియన్ విద్యార్థులను శక్తివంతం చేయాలనే ప్రతిష్టాత్మక ప్రణాళికలతో, హిందూజా ఫౌండేషన్ విద్యను మార్పుకు ఉత్ప్రేరకంగా కొనసాగిస్తోంది, 2047 నాటికి భారతదేశం యొక్క విక్షిత్ భారత్ అనే దార్శనికతకు కీలక సహకారిగా ఉంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ సహా గౌరవనీయులైన ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ కూడా గౌరవ అతిథిగా హాజరయ్యారు. గౌరవనీయులైన విపి. జగదీప్ ధంఖర్ వారి విద్యా, పాఠ్యేతర విజయాలకు అత్యుత్తమ విద్యార్థులను సత్కరించారు. హిందూజా కళాశాల ద్వారా విద్యలో 75 సంవత్సరాల జ్ఞాపకార్థం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, ప్రముఖులను ఉద్దేశించి భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ మాట్లాడుతూ, "సనాతన దేశ సంస్కృతి, విద్యలో భాగం కావాలి ఎందుకంటే అది సమ్మిళితత్వాన్ని సూచిస్తుంది, దానిలో బాగా స్థిరపడవలసిన లేదా పాతుకుపోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది. ప్రత్యేక సంస్థలను సృష్టించడానికి కార్పొరేట్ ఇండియా విద్యలో పెట్టుబడి పెట్టాలని కూడా ఆయన కోరారు. దాతృత్వ ప్రయత్నాలు వస్తీూకరణ, వాణిజ్యీకరణ తత్వశాస్త్రం ద్వారా నడపబడకూడదు. మన ఆరోగ్య సంరక్షణ, విద్యా వ్యవస్థలు వీటితో సతమతమవుతున్నాయి. విద్య అనేది సమానత్వాన్ని తీసుకువచ్చే అత్యంత ప్రభావవంతమైన పరివర్తన యంత్రాంగం అని కూడా ఆయన అన్నారు. హిందూజా కళాశాల కేవలం డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మారడంతోనే ఆగకుండా, ప్రపంచ ప్రఖ్యాత సంస్థగా మారుతుందని ఆయన తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ మైలురాయిని ప్రతిబింబిస్తూ, హిందూజా ఫౌండేషన్ చైర్మన్ అశోక్ హిందూజా, "ఈ సంస్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మారడానికి, విద్యార్థుల సామర్థ్యాన్ని అనేక రెట్లు విస్తరించడానికి దీర్ఘకాలిక ప్రణాళికలతో పరిశ్రమ - విద్యా అంతరాలను తగ్గించడానికి తన నిబద్ధతను బలోపేతం చేస్తూ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని స్థాపించనుంది. కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, వెల్త్ మేనేజ్‌మెంట్‌లో కొత్త ప్రోగ్రామ్‌లను, క్లైమేట్ ఫైనాన్స్, ఎగుమతి - దిగుమతి నిర్వహణలో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది." విద్యలో సనాతన సూత్రాలను ప్రవేశపెట్టడాన్ని పరిశీలించాలని అశోక్ హిందూజా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సూచనకు అంగీకరిస్తూ ఉపరాష్ట్రపతి "సనాతన సమ్మిళితత్వాన్ని ప్రోత్సహిస్తుంది" అని అన్నారు. హిందూజా ఫౌండేషన్ అధ్యక్షుడు పాల్ అబ్రహం మాట్లాడుతూ, "అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ఆధునిక సౌకర్యాలతో కూడిన అత్యాధునిక, బహుళ అంతస్తుల సౌకర్యాన్ని నిర్మించడానికి హిందూజా కళాశాల పునరాభివృద్ధి చెందుతోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 2028 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు. డిజిటల్ ఔట్రీచ్, ప్రోగ్రామింగ్ కోసం విస్తృత అవకాశాల కోసం మెరుగైన సామర్థ్యాలను సృష్టించడానికి కొత్త సౌకర్యం కళాశాల యొక్క భౌతిక సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచుతుందని మేము ఆశిస్తున్నాము." హిందూజా కళాశాల 30 కంటే ఎక్కువ విద్యా కార్యక్రమాలను అందిస్తుంది, 2023-24లో ఎన్ఏఏసి ఏం గుర్తింపును సాధించింది. 2022లో స్వయంప్రతిపత్తి హోదా పొందిన ఈ కళాశాల, విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి) 2020తో జతకట్టింది.

**కళాశాల దృష్టి స్పష్టంగా ఉంది:** "మా విద్యార్థులు రాణించడానికి మాత్రమే కాకుండా, మెరుగ్గా రాణించడానికి సాధికారత కల్పించడం." విద్యార్థులను శక్తివంతం చేయడానికి దాని నిబద్ధతలో భాగంగా....



# హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసిన జగ్గయ్యపేట పోలీసులు

**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణం పోలీసు సర్కిల్ కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగింది. ది 27.02.2025 తేదీన శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ఊరేగింపులో జగ్గయ్యపేట చెరువు బజార్ సమీపంలో రాత్రి సమయంలో జరిగిన గొడవ నేపథ్యంలో జరిగిన హత్య కేసులో నిందితులను జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు వారి సిబ్బందితో కలిసి జగ్గయ్యపేట పద్మావతి నగర్ చెక్పోస్ట్ వద్ద ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేయడం జరిగింది. మరో జువైనల్ ను అదుపులోనికి తీసుకుని జువైనల్ హోంకు తరలించారు. నిందితుడు జగ్గయ్యపేట చెరువు బజార్ ప్రాంతానికి చెందిన బత్తుల కిషోర్ బాబు (25),జగ్గయ్యపేట చెరువు బజార్ ప్రాంతానికి చెందిన భక్తుల వెంకట శివకుమార్ (19),జగ్గయ్యపేట చెరువు బజార్ ప్రాంతానికి చెందిన బండి సాయి అంకమ్మరావు ఏ సాయి(19), జగ్గయ్యపేట చెరువు బజార్ ప్రాంతానికి చెందిన బండి రవికుమార్ (23),జగ్గయ్యపేట చెరువు బజార్ ప్రాంతానికి చెందిన వేముల జ్వాలా నరసింహారావు (23), జగ్గయ్యపేట చెరువు బజార్ ప్రాంతానికి చెందిన రూపాన వినయ్ (19), జగ్గయ్యపేట చెరువు బజార్ ప్రాంతానికి చెందిన ఒక జువైనల్ జరిగిన సంఘటనను తీవ్రంగా పరిగణించిన నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు, వేగంగా దర్యాప్తు చేసి,నిందితులను అరెస్ట్ చేసి వారికి శిక్ష పడేవిధంగా చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు రూరల్ డిసిపి కేఎం మహేశ్వర రాజు పర్యవేక్షణలో నందిగామ ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు వారి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ సేకరించిన సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి వారి కదలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు కి రాబడిన పక్కా సమాచారం మేరకు జగ్గయ్యపేట పద్మావతి నగర్ చెక్పోస్ట్ వద్ద ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేశారు. మరో జువైనల్ ను అదుపులోనికి తీసుకుని విచారించారు. వివరాల్లోకి వెళ్తే...... నిందితులందరూ ఒకే గ్రామానికి చెందినవారు వీరందరూ మద్యం, చెడు వ్యసనాలకు బానిస లైనవారు,అదే



గ్రామంలో నివసించుచున్న బత్తుల శ్రీను అనే అతను ఆ ఊరిలో పెద్దరికంగా వ్యవహరిస్తూ మంచి పేరు తెచ్చుకున్నాడని,వీరు ఎవరితో అయినా గొడవ పడిన సమయంలో శ్రీను వచ్చి వీరిని గద్దించి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ అందరిలో మంచి పేరు తెచ్చుకున్నాడని, అతని వల్ల వీరికి ఎక్కడ గుర్తింపు ఉండటం లేదని ఏ విధంగానైనా అతని అడ్డు తొలగిస్తే వీరి గొడవలకు అడ్డు లేకుండా ఉంటుందని ఆలోచనతో స్నేహితులు అందరూ కలిసి పథకం వేసుకొని అతను చంపాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో శివరాత్రి సందర్భంగా వారందరూ కలిసి నిర్వహించుకునే ఊరేగింపులో వారితో గొడవ పెట్టుకుని ఈ గొడవల్లో చంపి అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. అనుకున్న పథకం ప్రకారం ఊరేగింపు జరుగుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా శ్రీను మేనల్లుడు అయిన ఓర్సు నాగబాబు తో కావాలని ఉద్దేశ పూర్వకంగా గొడవ పెట్టుకుని, గొడవ పడుతున్న సమయంలో బత్తుల శ్రీను అడ్డు రాగా అందరూ కలిసి వారిని కొట్టి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం వారి జేబులోని కోడి కత్తి సహాయంతో శ్రీను మెడపై, వెనక పొడిచినారు. తర్వాత అతని అన్న బత్తుల వెంకటేశ్వర్లు ను కూడా కత్తి తో భుజం మీద పొడిచి అక్కడినుండి పారిపోయినారు.



## జిల్లా పరిషత్ బాలికలు సౌత్ జోన్ క్రీడలకు ఎంపిక

**గన్నవరం, మార్చి 2, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయిలో జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో గన్నవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. దీంతో సౌత్ జోన్ లో క్రీడా పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు. గత రెండు రోజులుగా కేసరిపల్లి వెటర్ని కాలేజీలో జరుగుతున్న హిల్ ఫౌండేషన్ హెచ్‌సిఎల్ కంపెనీ సంయుక్తంగా నిర్వహిస్తున్న క్రీడ పోటీల్లో గన్నవరం జడ్పీ బాలికలు హ్యాండ్ బాల్‌లో ప్రతిభ కనబరిచారు. వీరు బెంగళూరులో జరిగే సౌత్ జోన్ క్రీడల్లో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. అలాగే ఫుట్బాల్‌లో రన్నర్స్‌గా గన్నవరం జడ్పీ బాలికలు నిలిచారు. షాట్ పుట్ లో సెకండ్ ప్లేస్, క్యారమ్స్‌లో సెకండ్ ప్లేస్ రావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుగ్గిరాల ఝూన్సీ రాణి చెప్పారు. వీరికి శిక్షణ ఇచ్చినా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గీత, కృష్ణప్రియలను పలువురు అభినందించారు.

## అంత్యక్రియలుకు హెల్పింగ్ హాండ్స్ సాయం



**గూడూరు మేజర్ న్యూస్ :** మల్లవోలు పేరే నాగబాబు అనే 30 సం.ల వ్యక్తి చనిపోయాడు. వీరిది చాలా పేద కుటుంబం ఈయనకు 10 సం.ల బాబు 7 సం.ల పాప ఉన్నారు మల్లవోలుకు చెందిన హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఈయన అంత్యక్రియలు నిమిత్తం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ యూత్ ప్రెసిడెంట్ పడవల మోహన్ త్రినాధ్, సుబ్రహ్మణ్యం, జయరాజు, నెల బాలుడు తదితర హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధులు ముదిరాజ్ పాలానికి చెందిన పెద్దలు పాల్గొన్నారు.

## బచ్చుల అర్జునుడు వర్ధంతి సందర్భంగా టీడీపీ నేతల ఘన నివాళి



**గన్నవరం, మార్చి 2, మేజర్ న్యూస్ :** దివంగత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బచ్చుల అర్జునుడు వర్ధంతి గన్నవరం టీడీపీ కార్యాలయంలో జరిగింది. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సోదరుడు యార్లగడ్డ సతీష్ బాబు, స్థానిక టీడీపీ నేతలతో కలిసి బచ్చుల అర్జునుడు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ సతీష్ బాబు మాట్లాడుతూ బచ్చుల అర్జునుడు క్రమశిక్షణకు మారుపేరుగా, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి అర్జునుడు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, మచిలీపట్నం మున్సిపల్ చైర్మన్, ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, టీడీపీ జాతీయ క్రమశిక్షణ సంఘం చైర్మన్, శాసనమండలి సభ్యుడిగా ఎన్నో కీలక పదవులను అధిరోహించి పార్టీకి విశేష సేవలు అందించారని తెలిపారు. గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొని బచ్చుల అర్జునుడు సేవలను స్మరించుకున్నారు.

# విద్యార్థుల్లో పుస్తక పఠనాసక్తిని పెంపొందించండి









**హీల్ ప్యారడైజ్ సిఇఓ అజయ్ కుమార్**

**ఎఎఎన్ఎమ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్ 37 వ వార్షికోత్సవం**

**ముఖ్య అతిథిగా హీల్ ప్యారడైజ్ సిఇఓ తోటపల్లి అజయ్ కుమార్**

**విచిత్ర వేషధారణ, శాస్త్రీయ, జానపద నృత్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు**

గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ : స్థానిక గుడ్లవల్లేరు ఎఎఎన్ఎమ్, వివిఆర్ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 37వ వార్షికోత్సవ సంబరాలు అంబరాన్ని ఉంటాయి. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో సొసైటీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు ప్రారంభించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐ.ఆర్.ఎస్ అధికారి, తోటపల్లి హీల్ పారడైజ్ సిఇఓ కూరపాటి అజయ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి విద్య అనేది బట్టీపట్టి చదివేది కాదని ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా ఉండాలని, కథలు పుస్తకాలు జాతీయ నాయకుల చరిత్ర చదవాలని చదువు గొప్ప శక్తిని, బలాన్ని, ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుందని పిల్లల విషయంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చదువులో ఉన్నతంగా రాణించిన విద్యార్థులకు నగదు బహుమతులను, వివిధ రకాల టాలెంట్ టెస్టుల్లో విజయం సాధించిన విద్యార్థులకు, శిక్షణను ఇచ్చిన అధ్యాపకులకు వివిధ



రకాల ఆటలు పోటీల్లో శిక్షణను ఇచ్చిన పిఇటిలను మెమెంటోలతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నారులు విచిత్ర వేషధారణ, శాస్త్రీయ నృత్యాలు, జానపద నృత్యాలు అందరినీ కనువిందు చేశాయి.

పిల్లలు ప్రదర్శించిన కాంతారా, పంచభూతాలు, వివిధ రాష్ట్రాల నృత్య రీతులు, ఈగ, రింగ్ డాన్స్ రైతు జీవనం మొదలగు నృత్యాలు అందరినీ ఆనందపరిచాయి. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బారావు, ఉపాధ్యక్షులు కొడాలి వెంకటకృష్ణారావు, కార్యదర్శి వల్లూరుపల్లి సత్యనారాయణ, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ రాజశేఖర్, ఇంజనీరింగ్ కాలేజీ పూర్వ ప్రిన్సిపల్ డాక్టర్ జి వి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్, ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మణరావు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సాతులురి లీనా, వైస్ ప్రిన్సిపాల్ జి.ఎం సత్యబాబు, డైరెక్టర్ ఎన్. శ్రీనివాస మూర్తి పర్యవేక్షణలో కార్యక్రమం విజయవంతం చేశారు. వ్యాఖ్యాతలుగా పి.శ్రీలత, పి.శ్రీలక్ష్మి, బి.వజ్రధరరావు, షేక్.అజమతుల్లా వ్యవహరించారు.



## మాతృ గడ్డపై విజయవంతమైన 'మజాకా' సినిమా

**బెజవాడ ప్రసన్న కుమార్**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మజాకా సినిమా కథ, మాటల రచయిత బెజవాడ ప్రసన్నకుమార్ స్థానిక రేవతి థియేటర్ వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మచిలీపట్నంలో పుట్టి పెరగడం తన అదృష్టమని, మాతృ గడ్డపై విజయవంతమైన 'మజాకా' సినిమా మీడియాతో కలిసి తిలకించడం పూర్వజన్మ సుకృతం అన్నారు. బందరు వాస్తవ్యుడను అయినందున మీడియా తనకు అపూర్వ స్వాగతం పలికి సన్మానించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈయన కథ, స్క్రీన్ ప్లే,మాటలతో, నిర్మితమైన 'మజాకా' సినిమా విజయవంతమైన సందర్భంగా, ఆదివారం మీడియాతో మాట్లాడుతూ తాను కష్టపడి ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ, నేడు ఈ స్థితికి రావడానికి కారణమైన దర్శక, నిర్మాతలకు, సినీ రంగానికి ఎల్లవేళలా కృతజ్ఞత కలిగి ఉంటానన్నారు. తనకు మొదటి నుండి సినిమాలకు కథలు మాటలు రాయాలని సంకల్పం ఉండేదని, ఆ సంకల్ప బలమే తనను ఈ స్థితికి తీసుకు వచ్చిందని, పట్టుదలతో అనుకున్నది సాధించడం తన లక్ష్యమని అన్నారు. మచిలీపట్నం ప్రజలకి ఎల్లవేళలా రుణపడి ఉంటానని ప్రసన్న కుమార్ అన్నారు. సినిమా చూపిస్త మామ, హలో గురు ప్రేమకోసమే, ధమాకా, నేను లోకల్, నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్ తదితర చిత్రాలు ద్వారా బెజవాడ ప్రసన్నకుమార్ ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ ను అభిమానులు మేళతాళాలతో రేవతి థియేటర్ వరకు అపూర్వ స్వాగతాన్ని పలికారు. స్థానిక బిజెపి నాయకులు అయోధ్యరామయ్య, స్మైలీ మోహన్, తదితరులు ప్రసన్న కుమార్ కి స్వాగతం పలికారు. భవిష్యత్తులో జనరంజకమైన సినిమాలకు కథలు అందించడంలో, మాటలు రాయడంలో మరింత కృషి చేస్తానని, అన్నారు. ప్రసన్నకుమార్ దర్శకత్వం కూడా వహించాలని బందరు ప్రజల ఆకాంక్షగా ఉంది. ఈ కార్యక్రమంలో షరీఫ్,రాజేష్, రామకృష్ణ, గణేష్, తదితరులు పాల్గొన్నారు. రేవతి థియేటర్ మేనేజర్ బెజవాడ ప్రసన్నకుమార్ కు స్వాగతం పలికారు.

## మార్చి 4న లయన్స్ గవర్నర్ అధికార సందర్శన



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** లయన్స్ 326 జిల్లా గవర్నర్ గద్దె శేషగిరిరావు పిఎమ్ జెఎఫ్ అధికార సందర్శన కార్యక్రమం గుడ్లవల్లేరు లయన్స్ సేవా భవనంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నామని గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్.శశికళ, కార్యదర్శి ఎమ్.పెరుమాళ్ళు, కోశాధికారి కె.నవాబులు తెలిపారు. అనంతరం చార్టర్ నైట్ సెలబ్రేషన్స్ ను ఛైర్మన్ లయన్ బొర్రా నాగేశ్వరరావు సారధ్యంలో నిర్వహిస్తామని తెలిపారు. లయన్స్ ప్రముఖులు, సభ్యులు, ఆహ్వానితులు పాల్గొని జయప్రదం చేయాలని ఎన్.శశికళ కోరారు.

## డాక్టర్ చింతా రవీందర్ హోమియో వైద్యసేవలు అభినందనీయం





**ఎస్ ఎస్ బి గ్లోబల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హోమియో వైద్య శిబిరం**

**వడ్లమన్నాడులో జనసేన కృషితో రోగులకు ఉచిత హోమియో వైద్య సేవలు**

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడివాడ నియోజకవర్గం, గుడ్డల్లేరు మండలం, వడ్లమన్నాడు గ్రామంలో ఎస్ ఎస్ బి గ్లోబల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా గుడివాడ నియోజకవర్గ జనసేన నాయకులు సందు పవన్, కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కొదమల గంగాధర్, పేర్ని జగన్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హోమియో వైద్య రంగంలో అపారమైన అనుభవం ఉన్నటువంటి డాక్టర్ చింతా రవీందర్ రిటైర్మెంట్ అనంతరం కూడా పేద ప్రజలకు సేవ చేయాలని ట్రస్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. అలాగే ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు హోమియో వైద్యం అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని, గుడివాడ నియోజకవర్గం లో మరిన్ని ఉచిత హోమియో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని నాయకులు ట్రస్ట్ బృందాన్ని కోరారు. అందుకు కావలసిన అన్ని రకాల సహకారాలను గుడివాడ జనసేన పార్టీ తరఫున అందించడానికి ముందుంటామని తెలియచేసారు. డాక్టర్ రవీందర్ పేద ప్రజలకు వారి ట్రస్టు ద్వారా ఎప్పుడు అందుబాటులో ఉంటూ సేవ చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్ని రకాల జబ్బులకు ఉచితంగా మందులు పంపిణీచేస్తూ, రక్త పరీక్షలను కూడా ఉచితంగా అందిస్తామన్నారు. వడ్లమన్నాడు గ్రామంలో స్థానిక జనసేన నాయకుల కృషితో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ చింతా రవీంద్ర వైద్య బృందం హోమియో వైద్య సేవలు అందించి, ట్రస్టు తరపున రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వడ్లమన్నాడు గ్రామ జనసేన పార్టీ నాయకులు గరికిపాటి బాలాజీ, సింగంశెట్టి ఆంజనేయులు, పెన్నేరు చంటి, పుల్లేటి గణేష్, మద్రివాడ శాంతి స్వరూప్, మండ నాంచారయ్య, గుడివాడ పవన్, గరికపాటి సుబ్రహ్మణ్యం, మండ అర్జునరావు, గుడివాడ పట్టణం జనసేన నాయకులు బురిడీ శాంతి నాయుడు, శీతల రామకృష్ణ, పిన్నింటి వెంకటరమణ, కొండా గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ నీటి సరఫరా కార్మికులకు కనీస వేతనం 30 వేలు చెల్లించాలి





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని ప్రభుత్వ గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్మికులకు కనీస వేతనం నెలకు 30 వేలు జీతం చెల్లించాలనీ దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్య రావు డిమాండ్ చేశారు. ఆదివారం విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగిన ప్రభుత్వ గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మేళం భాగ్య రావు ముఖ్య అతిథిగా పాల్గొనీ ప్రసంగించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చమల్లమూడి ప్రసాద్ బాబు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్మికులు కాంట్రాక్టర్ల వ్యవస్థలో తక్కువ వేతనాలతో మగ్గి పోతున్నారని మేళం భాగ్య రావు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరా కార్మికులకు కనీసం పి.యెఫ్, ఇ.యస్.ఐ, కనీస వేతనం జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్మికుల యూనియన్‌నీ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక యూనియన్ గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్మికులకు జీతాలు ప్రభుత్వం చెల్లించాలని, కాంట్రాక్టర్ ల ద్వారా చెల్లించే విధానం రద్దు చేయాలని సమావేశంలో నేతలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ న్యాయ సలహాదారు సాతులూరి రామాంజనేయులు, గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కనుపూరు పద్మ, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాయల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దీయా చిన కొండయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.లీలా చలం, ఎం. మల్లి ఖార్జునరావు, ఐ.కృష్ణ, దళిత బహుజన యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కోసనం రాము, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని ప్రసంగించారు.

# గుడ్లవల్లేరులో పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు పల్లెల్లో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారు. గుడ్లవల్లేరు జన్మభూమి మెడికల్ సెంటరులో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరంలో ఆదివారం రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన 540 మందికి వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రోఎంట్రాలజీ, వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులకు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు, నేత్ర సమస్యలకు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్లు కణితి శశిరేఖ హనుమకొండ దుర్గ భవానిలు, గుండె, ఊపిరితిత్తుల సమస్యలకు విజయవాడ కామినేని హాస్పిటల్ వైద్యులు ఎస్.దాశరథి, లింగం శెట్టి వర్ధన్, సాధారణ వైద్యానికి గుడివాడ హోమియో వైద్యులు పి.భవాని, తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం అవసరమైన రోగులకు డాక్టర్ సిఎల్.వెంకటరావు చేతుల మీదుగా ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

## శ్రీ కొండలమ్మ ఆలయంలో పాలపొంగళ్ళు, అన్నప్రాసనలు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలో వేమవరం గ్రామములో వేంచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సందర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 15,000 పైగా భక్తులు దర్శించుకున్నారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, పిల్లలకు అన్నప్రాసనలు జరిపించి మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్‌ఐ ఎన్ వి వి సత్యనారాయణ, పోలీసు సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.





## మహిళా పోలీసులకు యోగాసనాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మహిళా పోలీసులకు ఆదివారం యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దిశ సిఐ వెంకటేశ్వర రావు, ఆధ్వర్యంలో పోలీసు పెరేడ్ గ్రౌండ్లో ని,సమస్యల పరిష్కార వేదిక హాలులో మహిళా పోలీసులకు యోగాసనాలు, భ్రామరీ ప్రాణాయామం, భస్త్రికా ప్రాణాయామం, కపాల భాతితో పాటు సూర్య నమస్కారాలుశిక్షణ తరగతులు నిర్వహించారు యోగ మాస్టర్లు మద్దాల చింతయ్య, ముదిగొండ శాస్త్రి ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు.

మచిలీపట్నంలోని బెల్లం కొట్ల రోడ్డులో ఉన్న టిఫిన్ బండి వద్ద మంత్రి కొల్లు రవీంద్ర అల్పాహారం చేసి, అక్కడి ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు.
**మచిలీపట్నం మేజర్ న్యూస్ :**





## ఘనంగా యాసం చిట్టిబాబు జన్మదిన వేడుకలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు జన్మదిన వేడుకలను ఆదివారం దివిసీమలోని అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ చిట్టిబాబు సేవా కార్యక్రమాలను కొనియాడారు. రక్తదాన



శిబిరాల ఏర్పాట్లు దివిసీమ యువతకు ఆదర్శంగా నిలిచారని, రక్తదాన ఆవశ్యకతను తెలియజేస్తున్నందుకుగాను ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న చిట్టిబాబును శాలువా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నేతలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. డిఎస్పీ కార్యాలయం ఎదురుగా రవి మెకానిక్ షెడ్ లో చిట్టిబాబు యూత్ ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కట్ చేసి స్వీట్స్ పెంచారు. సాయంత్రం రాజీవ్ గాంధీ సెంటర్లో అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు అనంతరం వంతెన సెంటర్నుంచి అభిమానులు బైక్ ర్యాలీ తో బయలుదేరి కంట్రీ క్లబ్ వద్ద భారీ కేక కట్ చేసి చిట్టిబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### ముస్లిం సోదర సోదరీమణులకు

## రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు



**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**నందిగామ, మార్చి 2, మేజర్ న్యూస్:** పట్టణం కాకాని నగర్‌లో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రంజాన్ నెల ప్రారంభం కానున్న సందర్భంగా వారి కార్యాలయంలో ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలతో మీరు చేసే ప్రార్థనలు ఫలించాలని కోరుకుంటూ తంగిరాల సౌమ్య అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ ఈనెల మొత్తం ముస్లిం సోదరులు ప్రార్థన (నమాజ్) చేసుకునే ప్రదేశాల వద్ద పారిశుద్ధ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నమాజ్ వేళలలో ముస్లిం సోదరులకు కల్పించవలసిన మౌలిక సదుపాయాలను ఎక్కడ లోటు లేకుండా చూడాలని. విద్యుత్ దీపాలంకరణ పై దృష్టి పెట్టాలని. పారిశుద్ధ్యతపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాత్రి వేళలలో కూడా ప్రార్థనలు జరుగుతాయి కాబట్టి ముస్లిం సోదరుల వరకు పోలీసులు కొంత సమయం సడలింపు ఇవ్వాలని తెలియజేస్తూ ఆ అల్లా దయతో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## పవిత్ర రంజాన్ నెల శుభాకాంక్షలు



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామాల ముస్లిం సోదరులందరికీ ఆదివారం నుండి ప్రారంభమైన పవిత్ర రంజాన్ నెల శుభాకాంక్షలు టిడిపి మండల అధ్యక్షులు గద్దె కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం అని, ఈ నెలలో 30 రోజులు కఠోర ఉపవాస దీక్షలు ఉంటారన్నారు. రంజాన్ నెలలో సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆహారం నీరు తీసుకోకుండా ఉపవాసాలు ఉంటారన్నారు. ప్రత్యేక ప్రార్థనలు ఖురాన్ పఠనం చేస్తారని రంజాన్ నెలలో పేదవారికి దానధర్మాలు చేసి మానవత్వం చాటుకుంటారన్నారు.



## పద్ధతి మార్చుకొని సత్ప్రవర్తనతో మెలగాలి

**గుడివాడ, మేజర్ న్యూస్:** పద్ధతి మార్చుకొని సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్ఐ చంటిబాబు సూచించారు. గుడివాడ రూరల్ స్టేషన్లో రౌడీ షీటర్లకు ఆయన ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఇకనైనా తమ ప్రవర్తనను మార్చుకోవాలని హెచ్చరించారు. చేసిన తప్పును సరిదిద్దుకొని సమాజంలో మంచి వ్యక్తులుగా మెలగాలన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో జరిగే హింసాత్మక సంఘటనలు, గొడవలు, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో ప్రమేయం ఉన్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భోగాది కుటుంబానికి మండలి వెంకట్రామ్ పరామర్శ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదుకు సన్నిహితులు, కోడూరు మండలం నారేపాలెం వాస్తవ్యులు, హైదరాబాదులో స్థిరపడిన భోగాది భవానీ ప్రసాద్ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆదివారం పరామర్శించారు. భవానీ ప్రసాద్ చిత్రపటానికి వెంకట్రామ్ నివాళులు అర్పించారు. భవానీ ప్రసాద్ కుమారుడు మధుసూధన ప్రసాదును పరామర్శించారు. భవానీ ప్రసాద్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మండలి దయాకర్, మండలి సాయి, మండలి కాళేశ్వరరావు పాల్గొన్నారు.

## చిరంజీవి నాగ పర్ణికను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** చల్లపల్లికి చెందిన దోనేపూడి శ్రీనాధ్ - భవ్య దంపతుల ఏకైక కుమార్తె నాగ పర్ణిక ఓణిల వేడుక పాగోలు శివారు మేకావారిపాలెంలోని ఆర్.కే కన్వెన్షనులో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ ఘంటసాల, చల్లపల్లి మండలాల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, మోర్ల రాంబాబు, ఘంటసాల డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్ విచ్చేసి ఆశీస్సులు అందచేశారు.

## ముందస్తు బెయిల్ ఇవ్వండి..

### హైకోర్టును ఆశ్రయించిన సజ్జల

**విజయవాడ మేజర్ న్యూస్ :** నటుడు పోసాని కృష్ణమురళి ఇచ్చిన వాంగ్మూలం నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేస్తారనే భయంతో వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు భార్గవ్‌రెడ్డి హుటాహుటిన హైకోర్టును ఆశ్రయించారు. తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. సజ్జల ఇచ్చిన స్క్రిప్ట్, ప్రోత్సాహంతోనే సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా వారి కుటుంబ సభ్యులు, కమ్మ సామాజికవర్గంపై అసభ్య పదజాలంతో దూషించానని సినీ నటుడు పోసాని ఇచ్చిన నేర అంగీకార స్టేట్‌మెంట్ సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ స్టేట్‌మెంట్ ఆధారంగా పోలీసులు తమను అరెస్ట్ చేస్తారనే ఆందోళన ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవ్‌రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. పోసానిని మొదటి నిందితుడిగా పేర్కొంటూ ఓబుళవారిపల్లె పోలీసులు నమోదు చేసిన కేసులో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని అభ్యర్థించారు

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి



**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గుడివాడ రూరల్ ఎస్సై ఎన్.చంటిబాబు సూహించారు. గుడివాడ రూరల్ స్టేషన్ పరిధిలోని వలివర్తిపాడు బైపాస్ రోడ్డులో ఆదివారం సాయంత్రం పలు వాహనాలను ఎస్ఐ తనిఖీలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు అన్ని కలిగి ఉండాలని తెలిపారు. మితిమీరిన వేగంతో ప్రయాణం చేస్తే ప్రమాదాల బారిన పడతారని సూచించారు. వాహన తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు....29క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్: ఎమ్మెల్యే రాము - ముస్లీమ్ లకు రంజాన్ మాసం ఆరంభ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేగుడివాడ, మేజర్ న్యూస్: నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందన్నారు. నెల రోజులపాటు అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలు ఆచరించబోతున్న ప్రతి ఒక్కరికీ అల్లా దయతో అంతా మంచి జరగాలన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. పవిత్ర ఆరాధనలకు, క్రమశిక్షణకూ, దాతృత్వానికి ప్రతీకగా నిలిచే రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లిం సోదరులందరికీ మరోసారి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుభాకాంక్షలు తెలిపారు.

### రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు పోతుగంటి పీరయ్య మృతి

# రైతు లోకానికి తీరని లోటు

### సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ






**హనుమాన్ జంక్షన్, మార్చి 2, మేజర్ న్యూస్ :** సీనియర్ టిడిపి నేత, కడప జిల్లా నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఉపాధి హామీ పెండింగ్ బిల్లుల కమిటీ మాజీ సభ్యులు పోతుగంటి పీరయ్య రెండు రోజుల క్రితం విజయవాడలో తీవ్ర అనారోగ్యానికి గురవ్వటం జరిగింది. దాంతో ఆయనను హటాహుటిన హైదరాబాద్ నానక్ రాం గూడ లోని స్టార్ హాస్పిటల్ కి మెరుగైన వైద్య చికిత్స కోసం జాయిన్ చెయ్యటం జరిగింది. అక్కడ చికిత్స పొందుతూ పీరయ్య తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ లోని స్టార్ హాస్పిటల్ లో సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, రాష్ట్ర నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కవులూరి రాజా చంద్రమౌళి, చెన్నుపాటి శ్రీధర్ తదితరులు సందర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇదే విషయమై ఈరోజు సాయంత్రం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గత వైసీపీ విధ్వంసక పాలనలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 2014-19 లో రైతులు ప్రజాప్రతినిధులు చేసిన పనులకు సంబంధించి గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టగా రాష్ట్ర ఉపాధి హామీ పెండింగ్ బిల్లుల కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా పోతుగంటి పీరయ్య రాష్ట్ర కార్యాలయంలో పనిచేసిన రైతులు అట్లాగే న్యాయవాదులతో సమన్వయం చేసుకుని గత ప్రభుత్వానికి ఎదురొడ్డి ఇతర సభ్యులతో కలిసి అనేక కోర్టు కేసులు రైతులు, ప్రజాప్రతినిధులు చేసిన పనులపై గత వైసిపి ప్రభుత్వం పై అనేక కోర్టు కేసులు వెయ్యటంలో కీలకపాత్ర వహించి పనులు చేసిన రైతులకు, ప్రజాప్రతినిధులకు సుమారు 2 వేల కోట్లు లబ్ధిదారుల ఖాతాలకు జమచెయ్యటంలో విశేషపాత్ర పోషించారు. ఆయన మృతి ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాల్లో ఉన్న రైతులోకానికి తీరని లోటు, తెలుగుదేశం పార్టీ మంచి నాయకుడిని కోల్పోయిందని, నీతి నిజాయితీకి నిదర్శనంగా పార్టీ అధిష్టానం ఆదేశాలను పాటించి శిరోదార్యంగా పనిచేసిన పీరయ్య పార్టీలో తనలాంటి వారెందరికో స్ఫూర్తివంతంగా నిలిచారని 'ఆళ్ళ' కొనియాడారు. ఆయనకు ఆయన కుటుంబ సభ్యులకు మా తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ పీరయ్యను స్ఫూర్తిగా తీసుకొని రైతు లోకానికి సహాయం చేయడానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా ముగిసిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలు




**వీరులపాడు, మార్చి 2, మేజర్ న్యూస్:** గత రెండు రోజులుగా ఉత్సాహంగా కొనసాగుతున్న అండర్ 14 బాల బాలికల సబ్ జూనియర్ ఫెన్సింగ్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిసినట్లు ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్ తెలిపారు. వీర్లపాడు మండలం పొన్నవరం గ్రామంలోని ఏకత్వ పాఠశాలలో మార్చి ఒకటో తేదీ నుండి జరుగుతున్న రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో విజేతలకు నిలిచిన వారికి పాఠశాల చైర్మన్ అమరనేని రమేష్ బాబు, ఫౌండర్ డైరెక్టర్ మనోజ్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలను జరపడానికి తమ పాఠశాలకు అవకాశం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థకు, ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల మీద మక్కువతో ఎంతో బాధ్యతగా రాయలసీమ నుండి కంచికచర్లకు విచ్చేసి క్రీడాకారులను తమ పదునైన మాటలతో ఉత్తేజపరిచిన ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు, నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య, కంచికచర్ల మండల టిడిపి అధ్యక్షులు కోగంటి బాబు లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, కార్యదర్శి జి ఎస్ వి మెంటర్ నాగం సతీష్ బాబు, జి.ఎస్.వి. కృష్ణ మోహన్. పోటీల కన్వీనర్ గోగులమూడి విజయ్ కుమార్, వివిధ జిల్లాల ఫెన్సింగ్ కార్యదర్శులు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గృహ వినియోగదారులకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ

**ఒక కిలో వాట్‌కు డెవలప్మెంట్ చార్జీలు మునుపు రూ.2000 ఇప్పుడు 50% రాయితీతో రూ. 1000 మాత్రమే**

**వినియోగదారులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలి**

**ఈ అవకాశం నేటి నుండి జూన్ 30 వరకు మాత్రమే**

విజయవాడ, మేజర్ న్యూస్ : గూగుల్ లో ఏపీఎస్పీడీసీఎల్ వెబ్ సైట్ ఓపెన్ చేయగానే మనకు వాలంటరీ అడిషనల్ లోడ్ కనిపిస్తుంది. దాని పై క్లిక్ చేసి అదనపు లోడ్ ను చెల్లించవచ్చు. గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి 50% రాయితీ ఇస్తున్నట్లు విద్యుత్ శాఖ వారు తెలిపారు. మార్చి 1 నుండి జూన్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు, ఏపీ ఎస్పీడీసీఎల్ వెబ్ సైట్‌లో గాని లేదా విద్యుత్ ఉపకేంద్రంలోని అధికారులు కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక కిలో వాట్ కు డెవలప్మెంట్ చార్జీలు 2000 రూపాయలు కట్టవలెను కానీ ఈ స్కీం కింద 1000 రూపాయల కడితే సరిపోతుంది. సెక్యూరిటీ డిపాజిట్‌లో మార్పు ఉండదు కిలోవాటుకు 200 రూపాయలు కట్టవలెను.

**అదనపులోడ్ అంటే....**

గృహ అవసరాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చే సమయంలో వాడే దీపాలు, గృహోపకరణాల వినియోగాన్ని అంచనా వేసి... లోడుల కిలోవాట్ లలో లెక్కిస్తారు. ఆ మేరకు డెవలప్మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేస్తారు. ఉదాహరణకు 1 కిలో వాట్ లోడ్‌తో కనెక్షన్ తీసుకుంటే డెవలప్మెంట్ చార్జెస్ రూ.2000 సెక్యూరిటీ డిపాజిట్ రూ.200 చెల్లించాలి అదే రెండు కిలో వాట్ కు డెవలప్మెంట్ ఛార్జెస్ రూ.4000 కట్టాలి. ప్రస్తుతం పెరిగిన వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని... గ్రామ, మండల కేంద్రాల్లో కనీసం రెండు కిలోవాట్లు, నగరంలో మూడు కిలోవాట్లు దరఖాస్తు చేసేలా ముందుగానే సంబంధిత ఏఈ లు,లైన్ మెన్లు సూచిస్తారు. ఈ లెక్క ప్రకారం ఆ ప్రాంతంలో విద్యుత్ పరివర్తకలు ఏర్పాటు చేస్తారు కాగా... ఎక్కువ వినియోగం ఉన్నవారు సైతం తక్కువకు అనుమతి తీసుకోవడంతో ఆయా పరివర్తకాలపై లోడు పెరిగి... తరచూ ట్రిప్ కావడంలో వోల్టేజ్ సమస్యలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు 50% రాయి తీ ఇస్తున్నారు. డెవలప్మెంట్ చార్జీలు ఒక కిలో వాట్ కు రూ.1000 కట్టితే సరిపోతుంది.ఈ సౌకర్యాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని తెలిపారు.

**పాత కనెక్షన్లకు ఎంతో ఉపయోగం**

కొన్ని సంవత్సరాల క్రితం కనెక్షన్ తీసుకున్న వారికి వినియోగం అప్పటితో పోలిస్తే మూడు, నాలుగింతలు పెరిగి ఉంటుంది. ఈ అదనపు లోడు తో సమస్య నెలకొంటుంది. తనిఖీల సమయంలో అధికలోడు వినియోగిస్తున్నట్లు సిబ్బంది గుర్తిస్తే జరిమానా విధిస్తున్నారు . ఈ నేపథ్యంలో వినియోగదారులు ముందుకొచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించుకునేలా డెవలప్మెంట్ చార్జెస్ లో 50% రాయితీ ఇచ్చేలా విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుంది. కాబట్టి వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడం జరిగింది.

# శ్రీ సంపటాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



చల్లపల్లి, మేజర్ న్యూస్ : చల్లపల్లి గ్రామ దేవత శ్రీ సంపటాలమ్మ తల్లి అమ్మవారిని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ దర్శించుకున్నారు. గ్రామ ప్రజలను చల్లగా కాచి రక్షించే చల్లని దైవం శ్రీ సంపటాలమ్మ తల్లి అమ్మవారి దేవాలయ 26వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు ఘంటసాల శతానంద శాస్త్రి, ఆలయ పూజారి చల్లపల్లి కోటేశ్వరరావులచే ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ పెద్దలు, ఆలయ అర్చకులు ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నానీ), టీ.ఎన్.టీ.యూ.సీ రాష్ట్ర నాయకులు రావి చంద్రశేఖర్ (చిట్టి), ఆలయ కమిటీ పెద్దలు లంకా బాల గంగాధరరావు (కొండలు), యద్ద మధుసూధన రావు, రావులపల్లి వెంకటేశ్వరరావు, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు (మునసబు), విన్నకోట శంకర్, గొరిపర్తి మోహనరావు, వేముల శేషగిరితో పాటు నాయకులు బుల్లా కిషోర్, బత్తుల ప్రసాద్, కోట పద్మావతి, వేముల హరికృష్ణ, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ విరుద్ధంగా చంద్రబాబు వ్యాఖ్యలు

**వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలకు సంక్షేమం ఇవ్వొద్దనడం దారుణం**

**వివక్షతలను పెంచేలా సీఎం మాట్లాడటం దుర్మార్గం**

**మాజీ మంత్రి శైలజానాథ్ ఆగ్రహం**

**వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి శైలజానాథ్**

విజయవాడ, మేజర్ న్యూస్ : వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందనివ్వకూడదని ముఖ్యమంత్రి స్థానంలో వున్న చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి శైలజానాథ్ మండిపడ్డారు. అనంతపురంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డితో కలిసి ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక తెలుగుదేశం పార్టీ వారికే ముఖ్యమంత్రిగా ఉన్నారా అని ప్రశ్నించారు. సీఎంగా పదవీ స్వీకారం సందర్భంగా రాష్ట్ర ప్రజలను సమ దృష్టితో చూస్తానంటూ, రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన విషయాన్ని చంద్రబాబు మరిచిపోయారా అని ప్రశ్నించారు. తన ప్రత్యర్థి పార్టీ వారికి సంక్షేమాన్ని అందించకూడదంటూ ఆయన చేసిన ప్రకటనతో ముఖ్యమంత్రి స్థానాన్నే దిగజార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే... వైయస్సార్సీపీ వారికి పనులు చేయనని, చేయొద్దని ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు చెప్పడం రాష్ట్రంలోని ఒక వర్గంపై వివక్ష చూపడమే అవుతుంది. విద్వేషాలు రెచ్చగొట్టేలా వివక్షాపూరితమైన వ్యాఖ్యలు చేసిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగంలో ఎలాంటి వివక్షకూ తావులేదని, రాష్ట్ర ప్రజలందర్నీ సమదృష్టితో చూస్తానని సమన్యాయం చేస్తానని, పక్షపాతం చూపనని చేసిన ప్రమాణాన్ని చంద్రబాబు ఉల్లంఘించారు. 9 నెలల పాలనతోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న చంద్రబాబు, తన చేతకానితనాన్ని గత వైయస్సార్సీపీ ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా పాలన అందించాలనుకుంటే రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, గత వైయస్ జగన్ పాలన నుంచి స్ఫూర్తి పొందాలి.

**వివక్షత లేకుండా పాలన అందించిన ఘనత వైయస్ జగన్‌ది**

గత ఐదేళ్ల వైయస్సార్సీపీ పాలనలో వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు కులం, మతం, ప్రాంతం చూడకుండా రాజకీయాలకు అతీతంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించారు. చంద్రబాబు మాత్రం వైయస్సార్సీపీ వారికి ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగాకానీ పనిచేయనని చెప్పడం చూస్తుంటే ఈ రాష్ట్రాన్ని ఎంత గొప్పగా పాలిస్తున్నాడో అర్థమవుతోంది. 40 ఏళ్ల అనుభవజ్ఞుడినని చెప్పుకునే చంద్రబాబు మరింత దిగజారిపోయి పొలిటికల్ గవర్నెన్స్ చూస్తానని బహిరంగంగా చెప్పడం ఇంకా సిగ్గుచేటు. 1995 కాలం నాటి ముఖ్యమంత్రిని చూస్తారని చెప్పడం చూస్తుంటే మామ ఎన్టీఆర్‌కి వెన్నుపోటు పొడిచి దొడ్డిదారిలో సీఎం అయిన ఉదంతం ప్రజలకు గుర్తు చేస్తున్నారా? పేరుకే చంద్రబాబు విజనరీ. 9 నెలల పాలనతోనే చంద్రబాబు విఫల ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నాడు. ఆయన చెప్పే మాటలకు చేసే పనులకు పొంతనే ఉండటం లేదు. 12 శాతం వృద్ధి రేటు నమోదు చేశానంటాడు.. కానీ వారం వారం అప్పులు తెస్తాడు. చంద్రబాబు చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఎంతసేపటికీ గత వైయస్సార్సీపీ ప్రభుత్వం మీద నెపం నెట్టాలని చూస్తాడు తప్పితే, ఎన్నికల హామీల అమలుపై చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదు. చంద్రబాబు ఫెయిల్ కావడానికి ప్రధాన కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడమే. క్లిష్ట పరిస్థితుల్లో పరిపాలన ఎలా చేయాలో తెలియకపోతే గత వైయస్ జగన్ పాలన నుంచి స్ఫూర్తి పొందాలి. ఎన్నికల హామీల అమలులో వారు చూపిన చిత్తశుద్ధి నుంచి ప్రేరణ పొందాలి.

## క్లస్టర్ విధానంపై ప్రభుత్వం పునరాలోచించాలి

విజయవాడ, మేజర్ న్యూస్ : గ్రామ వార్డు సచివాలయల రేషనలైజేషన్ పేరుతో ఇప్పుడు సచివాలయాలను రెండు మూడు సచివాలయాలు కలిపి ఒక క్లస్టర్‌గా విభజించడం, ఒక క్లస్టర్‌కు సచివాలయంలో టెక్నికల్ టీంలో ఉన్న ఒక వీఆర్వోను ఒక క్లస్టర్ కు కేటాయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎందుకంటే ఇప్పటివరకు ఒక సచివాలయానికి ఒక విఆర్ఓ ఉంటేనే రెవెన్యూ మరియు ఇతర శాఖల విధులతో ఇబ్బందులు పడుతుంటే, మరలా ఇప్పుడు ఈ క్లస్టర్ విధానం వల్ల రెండు, మూడు, సచివాలయాలకు ఒక విఆర్ఓని నియమిస్తే రెవెన్యూ సేవలు పూర్తిగా కుంటిపడిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే టైంతో సంబంధం లేకుండా, 24 గంటలు రాత్రులు పగలు అని చూడకుండా, సెలవులు రోజులు కూడా లేకుండా, రెవెన్యూ విధులు మరియు ఈ మధ్యకాలంలో ఇతర శాఖ విధులు నిర్వహిస్తూ విఆర్వోలు తీవ్ర పని ఒత్తిడి కి గురి అవుతూ ఉంటే, మరల ఈ క్లస్టర్ విధానం వల్ల వీఆర్వోలు పూర్తిగా ఇబ్బందులకు గురవుతారు. అసలు సచివాలయల వ్యవస్థ మార్పులలో ఒక సచివాలయానికి ప్రస్తుతం ఉన్న ఒక పంచాయతీ సెక్రెటరీ, ఒక డిజిటల్ అసిస్టెంట్, ఒక వెల్ఫేర్ అసిస్టెంట్, ఒక మహిళా పోలీస్ ను అలాగే ఉంచి, సచివాలయ వ్యవస్థ రాకముందు నుండి ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులను సచివాలయల వ్యవస్థ పేరుతో గత ప్రభుత్వంలో ఇబ్బందులు పెడితే ఇప్పుడు కావాలని కోరి తెచ్చుకున్న కూటమి ప్రభుత్వం కూడా ఈ విధమైన నిర్ణయాలు తీసుకోవడం కరెక్ట్ కాదని, కావున వెంటనే ప్రభుత్వం ఈ కస్టర్ విధానంలో మా గ్రామ రెవెన్యూ అధికారులకు అన్యాయం చేయకుండా ఒక సచివాలయానికి ఒక విఆర్ఓ గతంలో మాదిరిగానే ఉండేలాగా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి, గౌరవ గ్రామ వార్డు సచివాలయ మంత్రి, వెంటనే ఈ క్లస్టర్ విధానం పై పునరాలోచించాలని ప్రభుత్వాన్ని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు కోరారు.

## ఉపాధ్యాయ బదిలీలపై అభిప్రాయాలు కోరిన మంత్రి నారా లోకేశ్




విజయవాడ, మేజర్ న్యూస్ : పారదర్శకంగా ఉపాధ్యాయ బదిలీలు చేపట్టేందుకు బదిలీల నియంత్రణ ముసాయిదా చట్టం– 2025ను ఆన్ లైన్‌లో అందుబాటులో ఉంచామన్నారు. దీనిపై విలువైన అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో వాగ్దానం చేసినట్లుగా ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు. తద్వారా విద్యా ప్రమాణాలు పటిష్టం చేయడంపై దృష్టి సారించామని మంత్రి తెలిపారు. https://cse.ap.gov.in/documents/DRAFT_TTA_2025_AP.pdf డాక్యుమెంట్‌ను పంచుకున్న ఆయన.. సూచనలు, అభిప్రాయాలను మార్చి 7వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు draft.aptta2025@gmail.comకి పంపాలన్నారు.

## మరో ఎన్నికల హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

**మంత్రి అనగాని సత్యప్రసాద్**

విజయవాడ, మేజర్ న్యూస్ : మరో ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిన మంత్రి అనగాని సత్యప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 28 లక్షల 62 వేల కుటుంబాలకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను రెవెన్యూ యంత్రాంగం అందజేసిందని, సుమోటోగా రెవెన్యూ అధికారులే 34 లక్షల 37 వేల కుటుంబాల డేటాను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపారని, విఆర్వోలు ఇంటింటికెళ్లి శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు అందజేశారని తెలియజేశారు. స్కూళ్లు, కాలేజీల్లో ప్రవేశాలకు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అమలుకు, ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకునేందుకు కులధ్రువీకరణ పత్రాలు ఉపయోగపడతాయని, ఇక ఎమ్మార్వో కార్యాల యాల చుట్టూ కులధ్రువీకరణ పత్రాల కోసం తిరగాల్సిన అవసరం లేదని తెలిపారు. సుమోటోగా విచారణ జరిపి దాదాపు ఐదు లక్షల కుటుంబాలకు వివిధ కారణాల రీత్యా కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వలేదని, వీరిలో ఎవరైనా అర్హులు ఉన్నారని అనుకుంటే గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా, ఏపీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, దరఖాస్తు చేసుకున్న వెంటనే రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అక్కడక్కడే కుల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు.

# మనోధైర్యం మానసిక వికాసం అవసరం

## మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి
## మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక ఆటల పోటీలు
## ఏపీ ఎన్జిజీవో మహిళా విభాగం చైర్‌పర్సన్ వి.నిర్మల కుమారి

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రపంచాన్ని మార్చగలిగే శక్తి కలిగిన మహిళల గౌరవాన్ని కాపాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఏపీ ఎన్జీజీవో మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆహ్లాదకరంగా నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్జీజీవో మహిళా విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ వి. నిర్మలా కుమారి తెలిపారు. గాంధీనగర్ లోని ఎన్జీజీవో హోంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్యక్రమ నిర్వహణ వివరాలతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం వేదికగా రవాణా, క్రీడా శాఖ మంత్రి ఎం. రాంప్రసాద్ రెడ్డి ఈ పోటీలను ప్రారంభిస్తారని చెప్పారు. మధ్యాహ్నం 1.00 నుంచి 7 గంటల వరకు టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్, షటిల్ (డబల్స్), అంత్యాక్షరి పోటీలు జరుగుతాయన్నారు. ఏపీ ఎన్జీజీఓ హోం వేదికగా 5వ తేదీన చెస్, క్యారమ్స్ ( డబల్స్), తెలుగులో వ్యాసరచన, ఒక్క నిమిషం పాటు ఎటువంటి ఆంగ్ల పదాలు వాడకుండా తెలుగులో ప్రసంగించే పోటీలలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. 6వ తేదీన సాయంత్రం ఆరు గంటల నుంచి 9 గంటల వరకు సినీ, జానపద, లలిత తల పోటీలు, నృత్య పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు 8వ తేదీన గాంధీనగర్ లోని ఎన్జీజీవో హోంలో జరిగే బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బలహీన వర్గాల శాఖ మంత్రి, ఎస్. సవిత, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ విభాగం కమిషనర్ రేఖా రాణి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వివరించారు. మహిళా విభాగం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కేవీ శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ అన్ని విధాలుగా సహకరిస్తున్నారని వారికి ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. ఏపీ ఎన్జీజీఓ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ పి. మాధవి మాట్లాడుతూ మహిళల హక్కులను రక్షించేందుకు, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు, అలాగే వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక ప్రాముఖ్యతను గుర్తించేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం 1909లో అమెరికాలో మొదటిసారి నిర్వహించారన్నారు. 1910 లో, డెన్మార్క్‌లో జరిగిన ఒక అంతర్జాతీయ సదస్సులో జర్మనీకి చెందిన క్లారా జెట్‌కిన్ అనే మహిళా హక్కుల పోరాట నాయకురాలు మార్చి 8ను అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గుర్తించాలని ప్రతిపాదించారని గుర్తు చేశారు. మహిళలు కుటుంబ నిర్వహణతో పాటు, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గతంలో మహిళలు కేవలం ఇంటికే పరిమితమై ఉండేవారని అయితే ఆధునిక యుగంలో వారు విద్య, వైద్యం, రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, శాస్త్ర & సాంకేతిక రంగాలలో విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలోని విభాగాలలో పనిచేస్తున్న మహిళల రక్షణ కోసం కఠిన చట్టాలు అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. “మహిళలందరూ బలవంతులే, ప్రపంచాన్ని మారుస్తారు!“ అనే సిద్ధాంతాన్ని నమ్మిన ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐఎస్ జి ఈ ఎఫ్ మహిళా కమిటీ కన్వీనర్ ఎం. రాజలక్ష్మి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బి. జానకి, రాష్ట్ర కార్యదర్శి బి. తులసి రత్నం, రాష్ట్ర మహిళా విభాగం నాయకులు లలితాంబ, శాంతిశ్రీ, శివలీల, విజయ శ్రీ, మల్లీశ్వరి, సురేఖ, సరస్వతి తదితరులతోపాటు క్యాపిటల్ సిటీ బ్రాంచ్ అమరావతి మహిళా నాయకులు పాల్గొన్నారు.






## మరో బేబీని రెస్క్యూ చేసిన పోలీసులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** కమిషనర్ ఎస్. వి. రాజా శేఖర బాబుకి రాబడిన పక్కా సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఏ.డి.సి.పి ఏ. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏ.సి.పి. కె.లతాకుమారి, నార్త్ ఏ.సి.పి. స్రవంతి రాయ్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్, నున్న ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి శనివారం సులభంగా డబ్బులు సంపాదించడం కోసం పిల్లలు లేని వారిని/ సంతానలేమితో బాధ పడుతున్న వారిని లక్ష్యంగా చేసుకుని అక్రమంగా చిన్న పిల్లలను విక్రయించు ఐదు గురు మహిళలను అదుపు లోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి విక్రయించడానికి ఉంచిన ముగ్గురు పిల్లలను స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేసిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో ఆదివారం ఏ.సి.పి. కె.లతాకు మారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్, మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందితో కలిసి నిందితులు విక్రయించిన మరొక బేబిని రాజమండ్రి సీతానగరం సమీపంలో రెస్క్యూ చేసి ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్ వారికి అప్పగించారు.

## శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ భూమి పూజ
### యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సౌమ్య

**నందిగామ, మార్చి 2, మేజర్ న్యూస్ :** పట్టణం లోని చాపల మార్కెట్ రోడ్ గౌతమ్ గ్రాండ్ ప్రక్కన ఆదివారం నూతనముగా ఏర్పాటు చేయనున్న శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ భూమి పూజ (శంకుస్థాపన) కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ మేరకు శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ యాజమాన్యమునకు, డాక్టర్ రంగనాద్, పరిమళాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేలా బడ్జెట్ రూపకల్పన



**నందిగామ, మార్చి 2, మేజర్ న్యూస్ :** అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌కు 397.72. కోట్లు కేటాయించిన మోడీ ప్రభుత్వం అని నందిగామ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య అన్నారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించేలా బడ్జెట్ రూపకల్పన మహిళా సాధికారత మౌలిక వసతులు చేరువయ్యాయి. డోలి. మో తలు దూరమయ్యాయి వృద్ధాశ్రమాలకు సైతం బడ్జెట్ కేటాయింపులు అమృత్ భారత్ రైల్వే 2611కోట్లు, వ్యవసాయం 48.340కోట్లు, అన్నదాత 94.07కోట్లు, పాఠశాలలు 31.806కోట్లు ఉన్నత విద్య 25.06, కోట్లు బీసీలకు. 47.456.ఎస్ టి లకు, 8159 ఎస్సీలకు 20.281, ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేలా స్వర్ణాంధ్రప్రదేశ్ 2047. లక్ష్యాన్ని సాధించేలా ఉన్నాయని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మంచి చేకూరుస్తుందని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఈ సందర్భంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

## నిశ్చయ తాంబూలాల వేడుకలో మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శాసన మండలి మాజీ సభ్యులు, ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ కుమార్తె వివాహ నిశ్చయ తాంబూలాల వేడుకలో మంత్రి కొల్లు రవీంద్ర, కొనకళ్ల బుల్లయ, గొట్టిపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అపోవా మహిళా విభాగం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం







**విజయవాడ, మేజర్ న్యూస్ :** వైద్య శిబిరాలు ఉచితంగా నిర్వహించడం పేదవారికి ఎంతో ఉపయోగకరమని కార్పొరేటర్ అలంపూర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. అవోపా మహిళా విభాగం ఏపీ, కృష్ణా అవోపా మహిళ విభాగ్, విజయవాడ అవోపా వారి సంయుక్త ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం పుచ్చలపల్లి సుందరయ్య ప్రాథమిక పాఠశాల, ఎల్బీఎస్ నగర్‌లో ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ అలంపూర్ విజయలక్ష్మి విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ ప్రభాకర్ శాస్త్రి, డాక్టర్ చైతన్య అభిషేకం అన్న, డాక్టర్ గిరిజా రాణి,డాక్టర్ టి. హరినాథ్ తో కూడిన వైద్య బృందం దాదాపు 250 మంది పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి వారందరికీ అవసరమైన మందులను ఉచితంగా అందచేశారు.

అనంతరం ముఖ్య అతిథి కార్పొరేటర్ అలంపూర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడంవల్ల పేదవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వైద్య పరీక్షలతో పాటు వారికి అవసరమైన మందులను ఉచితంగా ఇవ్వడం గొప్ప సమాజిక సేవ అని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్స్‌ని ప్రత్యేకంగా సన్మానించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999